మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# తెలంగాణ ఉద్యమంలో కవుల పాత్ర గొప్పది

- కవుల సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేస్తుంది..
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి



కవులను సన్మానిస్తున్న మంత్రి, ఎస్పీ

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** ఆదివారం ఐడీఓసీ కార్యాలయంలో తెలంగాణ సారస్వత పరిషత్ రూపొందించిన వనపర్తి జిల్లా సమగ్ర స్వరూపం వనపర్తి జిల్లా వైభవం పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం నాటి నుండే సాహిత్యం పాత్ర గొప్పదని, కాలాన్ని ముందే పసిగట్టి హెచ్చరిక చేసేవారు కవులని, ఒక పుస్తకాన్ని ఒక వ్యాఖ్యలో చెప్పే ఘనత ఒక కవికి మాత్రమే సాధ్యమవుతుందని ఆయన సూచించారు. కవిత్వానికి ఉండే పదును, శక్తి మరి దేనికి ఉండదని, తెలంగాన ఉద్యమంలో వచ్చిన కవిత్వం ప్రజలను కదిలించిందని, ఆయా ప్రాంతాల ప్రజల ఆలోచనలు అలవాట్లను బట్టి సాహిత్యం ఉంటుందని ఆయన అన్నారు. బెంగాల్, పంజాబ్, లక్నో, తెలంగాణ వంటి ప్రాంతాల్లో మాత్రమే ప్రజలను కదిలించే సాహిత్యం వచ్చిందని, ఆధిపత్యం కోసం ప్రపంచంలో యుద్దాలు జరిగాయని, వాటి వల్ల అద్భుతమైన సాహిత్యం వచ్చిందని ఆయన తెలిపారు. ప్రపంచంలో అతా ఎక్కువ గ్రంధాలు చదివింది కారల్ మార్క్స్, ఆతర్వాత స్థానం ఎక్కువ పుస్తకాలు చదివించి అంబేద్కర్, ఆయన విశ్వమానవుడు అని ఆయన అన్నారు. నాటి సురవరం ఆంధ్రుల సాంఘీక చరిత్ర, నేటీ సారస్వత పరిషత్ 33 జిల్లాల సమగ్ర పుస్తకాలు, నాటి–నేటి ప్రజల జీవితాలకు అద్దం పడతాయని అభినందనీయమని ఆయన సూచించారు. వనపర్తి జిల్లాను గ్రంధస్తం చేయడంలో చరిత్రలో నిలుస్తుందని, ఆయా జిల్లా ప్రముఖులు, సంస్కృతి, సాహిత్యం, ఆధ్యాత్మిక క్షేత్రాలను గ్రంథస్తం చేశారని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రంధాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జిల్లాల సమగ్ర స్వరూపం పుస్తకాలు ఉండేలా చూస్తానని ఆయన తెలిపారు. పుస్తక పఠనం అలవాటు చేసుకోవడం ద్వారా మేధస్సు పెరుగుతుందని, ఎన్నో కొత్త విషయాలను తెలుసుకునే అవకాశం పొందవచ్చునని ఆయన సూచించారు. ఎంపీ రాములు మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని, సురవరం ప్రతాపరెడ్డి ఈ జిల్లాకు చెందిన వాడు కావడం గర్వకారణం అన్నారు. జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ కొత్తతరం వారికి చరిత్ర గురించి చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. సురవరం ప్రతాపరెడ్డి గురించి అందరు తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ 33 జిల్లాల చరిత్ర తెలుసుకోకుండా ప్రతి ఒక్కరికీ అవసరమని, అలాగే వనపర్తి జిల్లా అభివృద్ధి చెందుతున్న జిల్లాగా పేరుగాంచిన, ప్రతి ఒక్కరు వనపర్తి జిల్లా చరిత్రను తెలుసుకోవాలని ఆమె అన్నారు. అంతకుముందు వనపర్తి జిల్లా కవులచే కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 40 మంది కవులకు మంత్రి చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సారస్వత పరిషత్ చైర్మెన్ ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఎస్పీ అపూర్వరావు రావు, జడ్పీ చైర్మెన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ డి.వేనుగోపాల్, గ్రంధాలయ చైర్మెన్ లక్ష్మయ్య, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి జుర్రు చెన్నయ్య, కోశాధికారి రామారావు, కవులు, రచయితలు, సాహితీ వేత్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్య ఆవిష్కరణకు నాంది పలుకుతున్న సీఎం

- ఎంపీ రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



ఎంపీ, ఎమ్మెల్సీలకు స్వాగతం పలుకుతున్న దృశ్యం



గురుకులం ఆవరణలో మొక్కలు నాటి నీరు పోస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** గురుకులాలు అందిస్తున్న సౌకర్యాలను, అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణ పరిధిలోని జేపీనగర్ సాంఘీక సంక్షేమ గురుకులంలో స్వచ్ఛ గురుకులంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి పలు కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గురుకులాల ద్వారా నూతన విద్య విధానానికి ఎన్నో ఆవిష్కరణలకు నాంది పలికారని ఆయన తెలిపారు. తెలంగాణలోని గురుకులాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఇంటర్, డిగ్రీ, పీజీ వృత్తి విద్య ప్రొఫెషనల్ కోర్సులు సైతం నేడు తెలంగాణ గురుకులాలు అందిస్తున్నాయన్నారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. గురుకులాల్లో ఒక్కో విద్యార్థికి రూ.1.20లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి పుట్టిన ఊరుకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలన్నారు. అనంతరం గురుకుల ఆవరణలో విద్యార్థులతో కలిసి ఎంపీ, ఎమ్మెల్సీలు మొక్కలు నాటి నీరు పోశారు. స్వచ్ఛ గురుకులం కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ రాములు, ఎమ్మెల్సీలకు పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పగుచ్ఛం అందించి సాదారంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్, నాయకులు గోళి సురేందర్‌రెడ్డి, పాఠశాల అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

# అడవుల సంరక్షణలో సిబ్బంది పాత్ర మరువలేనిది

-జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు



అటవి అమరవీరుల స్థూపం వద్ద అటవి సిబ్బందితో కలెక్టర్



రక్తదానం చేస్తున్న సిబ్బంది

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** అడవుల సంరక్షణలో అటవిశాఖ అధికారులు, సిబ్బంది పాత్ర మరువలేనిదని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. అటవి అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అటవిశాఖ అధికారి కార్యాలయంలో అటవి అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాల నుండి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అటవి సంరక్షణలో అసువులు బాసిన అటవి అధికారులు, సిబ్బంది సేవలు మరువలేనివని అన్నారు. అటవి సంరక్షణలో ప్రాణాలు కోల్పోయిన వారి సేవలకు గుర్తుగానే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న అటవి అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అటవి సంరక్షణలో ప్రాణాలు కోల్పోయిన జిల్లాకు చెందిన అటవిశాఖ అధికారులు, సిబ్బందిని స్మృతిస్తూ అమరవీరుల స్తూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అటవిశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. అంతకు ముందు జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు అటవి అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలనుంచి శ్రద్ధాంజలి ఘటించారు. అడిషనల్ ఎస్పీ రాములు, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు క్షితిజ, జిల్లా అటవి శాఖ అధికారి సత్యనారాయణ, ఎఫ్ఆర్ఓలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదివితేనే భవిష్యత్తులో రాణిస్తారు

- గద్వాల శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి





మొక్కలను నాటుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, విద్యార్థులతో ఎమ్మెల్యే

**గద్వాల సెప్టెంబర్11 ప్రభాతవార్త:** నియోజకవర్గం గట్టు మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల గట్టు మరియు మానోపాడు పాఠశాలల విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చివరి రోజు పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఈ ప్రాంతం అక్షరాస్యత శాతం వెనుకబడి ఉండేది కానీ 8 ఏళ్ల సీఎం కేసీఆర్ పాలనలో అక్షరాస్యత ముందుకు వెళ్తున్నది గతంలో ఎక్కడో ఒకచోట గురుకుల పాఠశాలలు ఉండేవి. కేసీఆర్ ప్రతి మండలానికి గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిపై లక్ష ఇరవైవేల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేయడం జరుగుతుంది. వారికి ఇంగ్లీష్ బోధన సౌకర్యం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. గతంలో అక్షరాస్యత గట్టు మండలం 17శాతం ఉండేది కానీ ప్రస్తుతం 40శాతం కావడం జరిగింది. గురుకుల జూనియర్ కాలేజి నుండి భవిష్యత్తులో డిగ్రీ కాలేజి కూడా మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రుల పాత్రపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ పాఠశాలలుగా మారాయి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో అందరు భాగస్వామ్యం వహించి పాఠశాల స్వచ్ఛతకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో నిత్యం కొనసాగించాలన్నారు. పాఠశాలలు పచ్చదనంతో కలకళాలడాలని పేర్కొన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా గురుకుల విద్యార్థులకు డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, వైరల్ జ్వరాలు వస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం ద్వారా వాటికి అడ్డుకట్టువేయవచ్చని అన్నారు. తల్లిదండ్రులు చిన్న చిన్న కారణాలు చెప్పి పిల్లలను ఇండ్లకు తీసుకువెళ్లారాదు అన్నారు. కొందరు అజాగ్రత్త వల్ల గురుకులాపై సమాజంలో అపోహలు ఏర్పడుతున్నాయి. వాటిని తొలగించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు గురుకుల పాఠశాల సిబ్బందితోపాటు తల్లిదండ్రులపై ఉందని పేర్కొన్నారు. చదువుతో పాటు భవిష్యత్తులో ఏ రంగాన్ని ఎంచుకుంటారో విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళిక బద్దంగా చదువుకోవాలని సూచించారు. అందుకు పాఠశాల సిబ్బంది సహకారం తల్లిదండ్రుల ప్రోత్సహం ఎంతో అవసరం అన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లు కలలు కనాలని వాటిని సాకారం చేసుకునేందుకు ఇష్టపడి చదివితేనే భవిష్యత్తులో రాణిస్తారని వివరించారు. ఎమ్మెల్యే గారి నిధుల నుండి 3లక్ష రూపాయాలతో విద్యుత్ సరఫరా మెరుగుపర్చామని అలాగే ఎంపిపి నిధుల నుండి నీటి సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ గురుకులాలకు రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి ఉత్తమ స్వచ్ఛ గురుకుల పురస్కారం రావాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి (సెప్టెంబర్5న) రోజున స్వచ్ఛ గురుకుల ప్రతిజ్ఞతో ప్రారంభమై వారంపాటు నిర్వహించిన కార్యక్రమాలలో స్వచ్ఛ గురుకుల్ డ్రైవ్ ప్రాముఖ్యతను తెలిపేలా విద్యార్థులతో నాటకాలు, నృత్యాలు, పాటలు, ఫ్లాష్‌మాబ్‌ల వంటి ప్రదర్శనలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతుల అందజేశారు. ప్రతి ఒక్కరు కష్టపడి చదువుకొని భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలి ప్రభుత్వ ఉద్యోగంలో సాధించాలి మీ తల్లిదండ్రులకు మరియు ఈ పాఠశాలకు మీ గ్రామానికి గద్వాల నియోజకవర్గంకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. గురుకుల పాఠశాల ఆవరణంలో ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపిపి విజయ్, జెడ్పిటిసి బాసు శ్యామల, ఎంపిటిసి రంగాస్వామి, తెరాస పార్టీ నాయకులు, అంగడి బస్వరాజ్, గద్వాల తిమ్మప్ప, గోవిందు, ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయ బృందం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు అండగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పర్యటన



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**ఉట్కూర్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** మండలంలోని బిజ్వార్ గ్రామంలో ఆసరా పెన్షన్ల ప్రోసీడింగ్ కార్డులను, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు, 5 కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. బిజ్వార్, కొత్తపల్లి, ఎర్రగడ్డపల్లి, మగ్దుంపూర్ లబ్దిదారుల్ని గ్రామ ప్రజలతో గ్రామ సర్పంచ్ జి. సావిత్రమ్మ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ మన ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు 40 ఎనిమిది లక్షల ఆసరా పెన్షన్ ఇస్తున్నారని 57 ఏళ్లకే 2016 రూపాయలు ఇది ఏ దేశంలో, ఏ రాష్ట్రంలో చేయనటువంటి పథకం ప్రజలకు ఇస్తున్నారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వారు ఇటువంటి పథకాలు ప్రవేశపెట్టలేదన్నారు. వారు ప్రజలకు ఏమి చేయలేదన్నారు. కేవలం మత రాజకీయాల్లో వాడుకుని మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల్లో చిచ్చు రేపుతున్నారన్నారు. రైతులకు వ్యతిరేకంగా నల్లచట్టాలు తీసుకొచ్చి విజయమాల్యా లాంటి బడా బాబుల అప్పులు మాఫీ చేశారన్నారు. రైతులకు, ప్రజలకు చిప్ప చేతికి ఇచ్చారన్నారు. ఇంత చేస్తున్న బిజెపి నాయకులు మోడీని దేవుడని కీర్తించవచ్చా అని ఎద్దేవా చేశారు. బిజెపిపై తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కెసిఆర్ కిట్టు, ఆసరా పెన్షన్ అనేక పథకాలు ప్రజలకు వివరించారు. మనమంతా కెసిఆర్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి వై. లక్ష్మినారాయణరెడ్డి, ఉట్కూర్ జడ్పీటిసి అశోక్‌కుమార్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, వైస్ మాజీ ఎంపిపి నాగిరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, శివరాములు, మాజీ జడ్పీటిసి అరవింద్ కుమార్, మాజీ వైస్ ఎంపిపి ఎ. సలీమ్, ప్రభుత్వ అధికారులు, ఉట్కూర్ తహసిల్దార్ తిరుపతయ్య, ఎంపిడిఓ కాలప్ప, బిజ్వార్ ఎంపిటిసి మాదారం హనుమమ్మ, పాతపల్లి సర్పంచ్ అంజి, కృష్ణయ్య, కొత్తపల్లి సర్పంచ్ శాంతమ్మ, మగ్దుంపూర్ సర్పంచ్ మోహన్, ఎర్రగడ్డ పల్లి సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శులు మంజుల సాయినాథ్ రాజు, నరసింహులు, సిపిఎం ఎంఎల్ ప్రజాపం థా నాయకులు రామాంజనేయులు, వై.రాజు, గోవర్ధన్‌రెడ్డి, కె. మల్లేష్, సిద్దు అర్హులైన వారందరికి పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిజ్వార్, కొత్తపల్లి, పాతపల్లి, ధన్వాడ రోడ్లను బాగు చేయాలని రోడ్డు సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. టిఆర్ఎస్ నాయకులు హనుమరెడ్డి, రామలింగయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

# మునగాలలో గ్రామాభివృద్ధిపై అలంపూర్ ఎమ్మెల్యేను నిలదీసిన గ్రామస్తులు..

- ప్రశ్నించిన వ్యక్తిపై అగ్రహాం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే అబ్రహాం



గోపాల్‌దిన్నె నూతన రేషన్‌షాప్‌ను ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం

**ఇటిక్యాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మునగాల గ్రామంలో ఆదివారం కొత్త రేషన్‌డీలర్ షాప్ ప్రారంభోత్సవానికి అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం హజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామంలోని ప్రజలు మునగాల గ్రామంలో అభివృద్ధి పనులు జరగడం లేదని రోడ్లును వేయడం లేదని ఇక్కడ నుండి జెడ్పిటిసిగా గెలిసిన వ్యక్తి కూడా గ్రామాభివృద్ధిపై పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యేను నిలదీశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఒకింత ఆగ్రహానికి గురై ఏయ్...ఏమి మాట్లాడుతున్నావ్ పెద్ద మొనగాడిలాగా మాట్లాడుతున్నావ్ అని అభివృద్ధిపై ప్రశ్నించిన వ్యక్తిపై ఎమ్మెల్యే అబ్రహం అగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామంలో కొత్తగా రేషన్‌షాప్ మంజూరు కొరకు గ్రామ మహిళ సంఘంలో సభ్యురాలుగా ఉన్న కుటుంబంలో డిగ్రీ చదివిన దళిత వికలాంగురాలుకు ఏకగ్రీవంగా తీర్మాణం ఇచ్చామని కానీ దళిత వికలాంగురాకు రేషన్‌షాప్ మంజూరు చేయకుండా అధికార పార్టీ నేతల అండదండలతో ఇతరులకు మంజూరు చేశారని గ్రామం నుండి తీర్మాణం చేసి పంపిన ఫైల్ ఏమైందని సర్పంచు కోప్పుల జయలక్ష్మి ఎమ్మెల్యే అబ్రహంను నిలదీశారు. అదేసమయంలో దళితులు ఎమ్మెల్యే కారును వెంబడించారు. అదేవిధంగా గోపాల్‌దిన్నె గ్రామంలో కొత్త రేషన్‌షాప్‌ను ఎమ్మెల్యే అబ్రహం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి హనుమంతురెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామ్‌దేవ్‌రెడ్డి, వడ్డెపల్లి జెడ్పిటిసి కాశపోగురాజు, సర్పంచులు కె. జయలక్ష్మీ, రాధాకృష్ణరెడ్డి, నాయకులు యుగంధర్‌రెడ్డి, రవి, కాంగ్రెస్‌నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ఎత్తి చూపేందుకే పాదయాత్ర

- కెసిఆర్ పాలనలో దగాపడ్డ అన్ని వర్గాల ప్రజలు
- ప్రజలు ఆశీర్వదిస్తే వైఎస్సార్ సంక్షేమ పథకాలను తీసుకొస్తా
- వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



పాదయాత్ర చేస్తున్న వైఎస్ షర్మిల



పాదయాత్రలో భాగంగా ప్రజలతో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** కెసిఆర్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎత్తిచూపేందుకే ప్రజా ప్రస్థానం పేరిట పాదయాత్ర చేస్తున్నానని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఆదివారం మండలంలోని అమ్మాపూర్ గ్రామం మీదుగా ప్రజాప్రస్థానం పాదయాత్ర కొనసాగింది. అమ్మాపూర్ గ్రామంలో ప్రజలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు దగాపడ్డారని ఆమె విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు రుణమాఫీ డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణం నిరుద్యోగ భృతి, పంటకు మద్దతు ధర ఇలాంటి ఎన్నో హామీలను ఇప్పటికి నెరవేర్చలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బిడ్డలు ఆశీర్వదిస్తే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేసిన పథకాలను తీసుకొస్తానని ఆమె తెలిపారు. ఉన్నత విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నేటికి కెసిఆర్ ప్రభుత్వం ఫీజు రియాంబర్స్‌మెంట్ ఇవ్వలేదని తద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వకుండా రైతులను కష్టాలపాలు చేస్తున్నారని అంతేకాకుండా ఉన్నత చదువులు చదివించి తమ బిడ్డలకు ఉద్యోగం వస్తుందని ఆశించిన తల్లిదండ్రులకు కెసిఆర్ పాలనలో ఉద్యోగం రాక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణను బంగారు తెలంగాణగా మారుస్తానని గొప్పలు చెప్పిన కెసిఆర్ తమ కుటుంబాన్ని బంగారు తెలంగాణగా మార్చుకున్నారని ఆమె విమర్శించారు. కెసిఆర్ పాలనలో బంగారు తెలంగాణ దేవుడెరుగు ఆత్మహత్య అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆమె తెలిపారు. నేను తెలంగాణ బిడ్డని నా బతుకు భవిత తెలంగాణతో ముడిపడిందని ఆమె అన్నారు. ఎన్నికలు వస్తున్నాయంటే కెసిఆర్ మాయమాటలతో మభ్యపెడుతూ ఓట్లు దండుకుని ప్రజలను మోసం చేసే ఘనుడు కెసిఆర్ అని ఆమె విమర్శించారు. ఉద్యమ నాయకుడు అంటూ చెప్పుకుంటూ ప్రజలను మోసం చేయడం దారుణమన్నారు. అమ్మాపూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరయ్యాయా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి పాదయాత్ర శ్రీ కురుమూర్తి దేవస్థానం సమీపంలో రాత్రికి బస చేశారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర నియోజవకర్గ కో ఆర్డినేటర్ మందడి సరోజిరెడ్డి, మండల అధ్యక్షులు వడ్డె మహేందర్, శివ, రమేష్, అనిల్, ఆనంద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చాయ్ పే చర్చ...

### - మాజీ జాతీయ ఓబీసీ కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో ఆదివారం ఉదయం మాజీ జాతీయ ఓబీసీ కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించి ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించి పట్టణంలో చోటు చేసుకుంటున్న వరుస చోరీల విషయంపై ఆరా తీశారు. చోరీ సంఘటనలకు గురైన బాధితులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీతో మాట్లాడి చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

## నిత్యావసర సరుకులు అందజేసిన అభిమన్యురెడ్డి

**రాజాపూర్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన భీమ్మగళ్ల యాదగిరి గతవారం క్రితం రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తాపడి గాయపడి, కుడిచేతి భుజం ఎముక విరిగింది. ఈ విషయం తెలుసుకున్న తోపుశ్రీను టిఆర్ఎస్ పార్టీ యువనేత అభిమన్యురెడ్డికి తెలియజేయగా నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా అభిమన్యు యువసేన నాయకులు మాట్లాడుతూ మీకు తోచిన సహాయం అందించి మానవత్వం చాటుకోవాలని కోరారు. కార్యక్రమంలో నవీన్‌కుమార్, బుక్క వెంకటేష్, మున్నూరు ఆనంద్ పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

## రోడ్డు ప్రమాద వృద్ధుడికి ఐక్యత ఫౌండేషన్ అండ..

**కల్వకుర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన తిరుమలయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో కాలుకు తీవ్రమైన గాయమైంది. పక్షవాతం వచ్చి ఇంట్లోనే కదలలేని స్థితిలో ఉన్న తిరుమలయ్య పరిస్థితిని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పౌండేషన్ సభ్యులచే రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చడంతో బాధిత కుటుంబానికి ఆదివారం ఫౌండేషన్ సభ్యులు అందించారు. కార్యక్రమంలో తాండ్ర మాజీ ఉప సర్పంచ్ కేశమల్ల అల్లాజీ, మిద్దె రామస్వామి, గోరటి శ్రీనివాసులు, అనిల్, కేశమల్ల శేఖర్, వేముల చందు, గ్రామస్తులు ఉన్నారు.



తిరుమల్లయ్యకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

## మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో వైభవంగా పురస్కారాల ప్రధానం

**మహబూబ్‌నగర్ టౌన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** తెలంగాణా మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు రావూరి వనజ, ఉపాధ్యక్షులు చుక్కాయపల్లి శ్రీదేవి, కార్యదర్శి జి. శాంతారెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం కాళోజీ సాహితి పురస్కారం, పాకాల యశోదారెడ్డి పురస్కారం, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవం వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించబడింది. ప్రజాకవి కాళోజీ నారాయణరావు సాహితీ పురస్కారం కవి వతంస, ఆర్ష విద్యా నిష్ణాత రాచాలపల్లి బాబు దేవిదాస్, పాకల యశోదారెడ్డి సాహితి పురస్కారం ప్రముఖ కవయిత్రి జొన్నవాడ జానకమ్మలను శాలువా, మెమెంటో, నగదు పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని తెలుపుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో తమ సేవలందించి విద్యార్థులను తీర్చిదిద్దిన పదమూడు మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా, జ్ఞాపిక, పూలమాలతో ఘనంగా సత్కరించారు. తెలుగు విశ్వవిద్యాలయం నుండి కీర్తి పురస్కారాన్ని పొందిన డా.నలవోలు నరసింహారెడ్డిని, చుక్కాయపల్లి శ్రీదేవిలను గౌరవంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి, తెలంగాణ సాహిత్య అకాడమి తొలి కార్యదర్శి అడిషనల్ కలెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి, ఆత్మీయ అతిథులుగా వల్లపురెడ్డి మనోహర్‌రెడ్డి, నలవోలు నరసింహారెడ్డి, జిల్లా విద్యాధికారి ఎ. రవిందర్, ఎస్. విజయకుమార్, గంటా మనోహర్‌రెడ్డి, రావూరి సత్యనారాయణ, సంస్థ సభ్యులు జిల్లాలోని కవులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని అధ్యక్ష, కార్యదర్శులు రావూరి వనజ, జి. శాంతారెడ్డిలు తెలియజేశారు.

## సినీ నటులు కృష్ణంరాజుకు ఘన నివాళులు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ప్రముఖ సినీ నటులు, మాజీ కేంద్రమంత్రి వర్యులు కృష్ణం రాజు ఆదివారం తెల్లవారుజామున అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందారు. పాలమూరు చౌరస్తాలో కల్వకుర్తి బీజేపీ నాయకులు కృష్ణంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ కృష్ణంరాజు చదువు పూర్తి చేసుకొని మొదట జర్నలిస్టుగా కొన్నాళ్లు పాటు పనిచేశారని, తదనంతరం సినీరంగ ప్రవేశం చేసి ఎన్నో పురస్కారాలను అందుకున్నారన్నారు. 1977,1984 సంవత్సరాల్లో నంది అవార్డులు, 1986లో నటించిన తాండ్ర పాపరాయుడు చిత్రానికి ఉత్తమ నటుడిగా ఫీల్మ్‌పేర్ అవార్డు, 2006లో ఫీల్మ్‌పేర్ దక్షిణాది జీవిత సాఫల్య పురస్కారాలను పొందరని గుర్తు చేశారు. బీజేపీ నుంచి ఎంపీగా గెలుపొంది వాజ్‌పేయ్ హయంలో కేంద్రమంత్రిగా నిస్వార్థంగా సేవలందించారని కొనియాడారు. బీజేపీ పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మొగిలి దుర్గప్రసాద్, కృష్ణగౌడ్, రాఘవేందర్‌గౌడ్, జిల్లాల శివుడు,బొడ నర్సింహ్మా, నరేష్‌గౌడ్, బీసీ సబ్‌ప్లాన్ తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్, నాయకులు కానుగుల జంగయ్య తదితరులు ఉన్నారు.



కృష్ణం రాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

## కెఎల్ఐ కాలువలో జమ్ము తొలగింపు..

**పాన్‌గల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** మండల పరిదిలోని దవాజిపల్లి గ్రామ సమీపంలోని కెఎల్ఐ డిస్టిబ్యూటర్ 8లో భాగమైన మేజర్ 4వ కాల్వలో పూడిక, జమ్మూ తొలగింపు పనులను ఆదివారం గ్రామ సర్పంచ్ వెంకటయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటయ్య మాట్లాడుతూ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిల సహకారంతో కాల్వలో పేరుకుపోయిన జమ్ము పూడికతీత పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో కాల్వలో జమ్ము అత్యధికంగా ఉండడంతో ముందుకు సాగునీరు వెళ్లే పరిస్థితి లేకుండేదని తెలిపారు. జమ్ము తొలగింపునకు కృషి చేసిన మండల ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



దవాజాపల్లి స్టేజీ సమీపంలో కాలువలో జమ్ము తొలగిస్తున్న దృశ్యం

## కోయిల్‌సాగర్‌కు తగ్గుముఖం పట్టిన వరద

- కుడి, ఎడమ కాలువల ద్వారా ఆయకట్టుకు కొనసాగుతున్న నీటి సరఫరా
- శాంతించిన కోయిలకొండ, అంకిళ్ళ వాగుల ఉధృతి
- 2 షెట్టర్లు తెరచి దిగువకు నీటి విడుదల
- 32.3 ఫీట్లకు తగ్గిన నిటినిల్వ

**దేవరకద్ర రూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌కు ఆదివారం వరద ఉధృతి బాగా తగ్గింది. దీంతో కేవలం ప్రాజెక్టు 2 షెట్టర్లను మాత్రమే ఫీటున్నర ఎత్తు తెరచి దిగువకు నీటిని విడుదల చేశారు. వరద నీరు గణనీయంగా ప్రాజెక్టులోని వచ్చి చేరుతుండటంతో అధికారులు అప్రమత్తంగా ఉంటున్నారు. గత నాలుగు రోజులుగా ప్రాజెక్టులోని వచ్చి చేరే నీటి ఉధృతి హెచ్చుతగ్గులుగా ఉంటుంది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు 32.3 ఫీట్లకు వచ్చి చేరింది. ప్రాజెక్టులోకి వచ్చి చేరే అంకిళ్ళ,కోయిలకొండ పెద్దవాగుల నుండి నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరడం బాగా తగ్గింది. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. జలసవ్వడి చూపరులను మంత్రముగ్దులను చేస్తుంది.ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టులో కనుచూపు మేర నీరే కనిపిస్తుంది. ప్రాజెక్టులోకి పెద్ద మొత్తంలో నీరు వచ్చి చేరిందని తెలుసుకొన్న పర్యాటకులు ప్రాజెక్టును చూడటానికి అధికసంఖ్యలో కోయిల్‌సాగర్‌ను చూడటానికి తరలివస్తున్నారు.

**-ఆయకట్టుకు కొనసాగుతున్న నీటి సరఫరా..**

కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా గత కొన్ని రోజులుగా ఆయట్టుకు నీటి సరఫరా కొనసాగుతూనె ఉంది. ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో ఆయకుట్టకు నీటి సరఫరాను అలాగే కొనసాగిస్తున్నారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు షెట్టర్‌ను తెరువడంతో బండర్‌పల్లి వాగు ఉధృతి గణనీయంగా పెరిగింది. వాగు నిండా నీరు వెళ్తుంది.



కోయిల్‌సాగర్ ప్రాజెక్టు 2 షెట్టర్లను తెరచి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం



వరవళ్ళు తొక్కుతున్న బండర్‌పల్లి వాగు

## వీఆర్‌ఎలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలి..

### - వీఆర్ఎల సమ్మెకు బీజేపీ నాయకుల సంఘీభావం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** 2017 ఫిబ్రవరి 20న వీఆర్ఎల సంఘాలతో నిర్వహించిన సమావేశంలో వీఆర్ఎలకు పేస్కేల్, ప్రమోషన్ కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ఏమైందని బీజేపీ పార్టీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి జిల్లాల శివుడు ప్రశ్నించారు. ఆదివారం కల్వకుర్తి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు చేపడుతున్న వీఆర్ఎల నిరవధిక సమ్మె ఆదివారానికి 55వ రోజుకు చేరుకున్నది. వీఆర్ఎల నిరవధిక సమ్మె కార్యక్రమానికి బీజేపీ పార్టీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి జిల్లాల శివుడు, స్థానిక బీజేపీ నాయకులతో కలిసి సంఘీభావం తెలిపి మాట్లాడారు. 2020 సెప్టెంబర్ 12న సీఎం కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పేస్కేల్ ఇవ్వాలని సీసీఎల్‌ను ఆదేశించిన అసెంబ్లీలో సీఎం ప్రకటించిన రోజే జీవో వచ్చి ఉంటే నేడు ఒక్కో వీఆర్ఎకు రూ.25వేల వేతనం వచ్చి ఉండేదన్నారు. ప్రతి నెల ఒక్కో వీఆర్ఎ రూ.15వేల నష్టపోతున్నారని, గడిచిన 22 నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 23వేల మంది వీఆర్ఎలు రూ.100కోట్లు నష్టపోయారన్నారు. ఈ నష్టానికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని, దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదన్నట్లు సీఎం కేసీఆర్ 2 సార్లు అసెంబ్లీలో పేస్కేల్ హామీలు ఇచ్చిన ఆ ఫైల్‌ను తయారు చేసి జీవో విడుదల చేయడంలో సీసీఎల్ఎ అధికారుల నిర్లక్ష్య ఫలితంగానే వీఆర్ఎలు నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన ప్రకారం పేస్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలని, అర్హత కలిగిన వీఆర్ఎలకు ప్రమోషన్లు కల్పించాలని, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఎల వారసులకు ఉద్యోగాలు కల్పించి వారికి పెన్షన్ సౌకర్యం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మొగిలి దుర్గప్రసాద్, కృష్ణగౌడ్, రాఘవేందర్‌గౌడ్, జిల్లాల శివుడు,బొడ నర్సింహ్మా, నరేష్‌గౌడ్,వీఆర్ఎలు తదితరులు ఉన్నారు.



వీఆర్ఎలకు మద్ధతుగా మాట్లాడుతున్న జిల్లాల శివుడు

## వల్లూరు రైల్వే అండర్ బ్రిడ్జికి వరద నీరు..

### - అవస్థలు పడుతున్న వల్లూరు ప్రజలు

**ఇటిక్యాల సెప్టెంబర్11 ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే శాఖ పాత రైల్వే గేట్ల స్థానంలో కొత్తగా అండర్ బ్రిడ్జిని మండల పరిధిలోని వల్లూరు గ్రామ సమీపంలో ఏడాది క్రితం నిర్మించారు. పాత గేట్ల స్థానంలో ప్రయాణికులు గేటు పడిన సమయంలో అవస్థలు పడుతున్నడంతో వాటిని తొలగించేందుకు రైల్వే శాఖ అండర్ బ్రిడ్జిలను నిర్మించింది.కానీ అధికారుల నిర్లక్ష్యం, ప్రణాళిక బద్ధంగా అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అండర్ బ్రిడ్జిలోకి వచ్చిన చేరిన వరద నీరు కింది భాగం వెళ్లకపోవడంతో బ్రిడ్జిలోనే నీరు నిలిచిపోయింది. దీంతో వల్లూరు, శాంతినగర్, కోయిల్‌దిన్నె గ్రామాల ప్రజల జాతీయ రహదారికి చేరుకోని గద్వాల, పెబ్బేర్, ఎర్రవల్లి, ఇటిక్యాల, కర్నూల్ ప్రాంతాలకు వాహనాలపై వెళ్లాలంటే బ్రిడ్జి కింద వరద నీరు లోతుగా నిలిచిపోవడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అత్యవసర సమయంలో ఆసుపత్రులకు వెళ్లాలంటే పై గ్రామాల ప్రజలు వాహనాలు అట్టువైపు ఉంచి రైల్వే ట్రాక్‌పై నడిచి జాతీయ రహదారి వైపు వచ్చి నడుచుకుంటూ 3 కిలోమీటర్ల మేర వెళ్లాల్సిన పరిస్థితి ప్రజలు ఎదుర్కోంటున్నారు. అంతేకాక వల్లూరు గ్రామ సమీపంలోఉన్న ఆర్‌డిఎస్ కాలువ వెంట నారాయణపురం గ్రామం చేరుకోని అక్కడి నుండి జాతీయ రహదారిపై పలు ప్రాంతాలకు వాహనదారులు ప్రయాణం చేస్తున్నారు.అంతేకాదు మరికొంత మంది రామాపురం, చాగపురం మీదుగా ఇటిక్యాల మండల కేంద్రానికి కూడా అవస్థలు పడుతూ ప్రయాణిస్తున్నారు. అంతేకాక జాతీయ రహదారికి సమీపంలో పంట పొలాల రైతులు కూడా రైల్వే ట్రాక్‌పై నడచి పొలాలకు రావాల్సిన పరిస్థితి రైతులు ఎదుర్కోంటున్నారు. అండర్ బ్రిడ్జిలో వరదనీరు వచ్చి చేరకుండా ఎడమవైపున ఏర్పాటు చేసిన రంధ్రం గుండా వరదనీరు కిందకు వెళ్లకపోవడంతో బ్రిడ్జిలోనే వరదనీరు నిలిచిపోయింది. వర్షాలు పడుతున్న సమయంలో వరదనీరు నిలువ ఉండకుండా మోటర్లను ఏర్పాటు చేసి నీటిని తోలగించేలా రైల్వే శాఖ అధికారులు, రైల్వే కాంట్రాక్టర్ల్ చర్యలు తీసుకోవాలని వల్లూరు గ్రామస్తులు కొరుతున్నారు.



వల్లూరు గ్రామ సమీపంలో రైల్వే అండర్ బ్రిడ్జిలో నిలిచిపోయిన వరదనీరు దృశ్యం

## మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షర్మిల వెంటనే క్షమాపణ చెప్పాలి

### - మండల తెరాస నాయకుల డిమాండ్

**శ్రీరంగాపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ ఆర్.గాయిత్రి పృధ్వీరాజ్ మాట్లాడుతూ సూర్పనక్క షర్మిల నువ్వు మొదట నీ ఇంటి పేరు మార్చుకో సాంప్రదాయంగా ఉంటుంది నీవు పెళ్లి చేసుకొని వైఎస్ కుటుంబానికి రాలేదు ఇతరులను పెళ్లి చేసేకొని ఇంటి పేరు మార్చుకోలేని నువ్వు ఇంకా దేశాన్ని ఉద్ధరించడానికి బయలు దేరావు అని ఎద్దేవ చేశారు. తెలంగాణ వచ్చి వనపర్తి నియోజకవర్గంలో మంత్రి నిరంజన్ రెడ్డి అభివృద్ధి చూసి కావాలంటే మంత్రి తో ఒక ఫోటో తీసుకొని పో అంతేకానీ ఆ పేరు పలికే అర్హత కూడా నీకు నీలాంటి కింది స్థాయి విచ్చక్షణలేని వాళ్లకు లేదని ఈ సమవేశం ద్వారా హెచ్చరిస్తున్నానని అన్నారు. బేశరత్తుగా మంత్రిని అన్న మాటలు వెంటనే ఉపసంహరించుకోవాలని లేదంటే మూల్యం చెల్లించాల్సి వస్తుందని అన్నారు. సర్పంచ్ వినిలా రాణి కురుమయ్య మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ఎవ్వరూ చేయలేని అభివృద్ధి నేడు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే వనపర్తి అభివృద్ధి పథంలో అనేక రకాలుగా అభివృద్ధిలో దూసుకెళ్తున్న క్రమంలో శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రానికి వచ్చి షర్మిల మంత్రి నిరంజన్ రెడ్డి పై అనుచిత వాఖ్యలు చేసిన షర్మిల వెంటనే ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పాలని లేదంటే తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని అన్నారు. సింగిల్‌విండో అధ్యక్షుడు జగన్నాథం నాయుడు మాట్లాడుతూ ఆంధ్రలో చెల్లని రూపాయి తెలంగాణ లో చెల్లుతుందా గుర్తు పెట్టుకో షర్మిల మంత్రిపై ఇంకోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే నీకు తగిన గుణపాఠం చెప్తాం అని అన్నారు. అనవసరంగా చిల్లరగాళ్ల చేష్టలకు చిల్లర గాళ్లు చెప్పే మాటలు విని నీ ఇష్టమున్నట్లు మాటాకలడితే షర్మిల ఖబర్దార్ అని తీవ్రంగా ఖండించారు.రైతుబంధు సమితి అధ్యక్షుడు గౌడ నాయక్ మాట్లాడుతూ తండ్రి వయస్సు ఉన్నవారిని గౌరవించలేని నువ్వు కూడా మహిళవేనా నీ ప్రజాప్రస్థాన యాత్రలో వనపర్తి నియోజకవర్గంకు సంబందించిన ఎవరైనా ఉన్నారా వీధులవెంబడి వీధుల వెంబి తిరుగుకుంటూ వీధి కుక్కలాగా రూ.300, బిర్యాన్ని పెట్టి కూలీలను తీసుకువచ్చి సభ ఏర్పాటు చేయించనంత మాత్రనా మంత్రికి వనపర్తి ప్రజలకు ఒరింగిందేమి లేదు ఇలాంటి సభలు ఇలాంటి చిల్లర గాళ్ల మాటలు విని నువ్వు మాట్లాడిన మాటలు వనపర్తి ప్రజలకు మంత్రికి చేసినటువంటి అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరవలేరన్నారు. మండల అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి మాట్లాడుతూ వనపర్తి లో రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయని నీకళ్లకు గంతలు ఏమైనా కట్టుకున్నావా వనపర్తి అభివృద్ధి కనిపించడంలేదా అని, 60ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో ఇప్పుడు నువ్వు పెట్టిన వైఎస్ఆర్ టీపీ స్థాపించి కూడా ఒరగబెట్టేదేమీ లేదని అసలు నీకు వనపర్తి మీద అవగాహన ఉందా ..?నోట్లో నాలుక ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సరిపోదు కబర్దార్ షర్మిల అని అన్నారు. నియోజకవర్గ క్రమశిక్షణ కమిటీ సభ్యులు రాధాకృష్ణ మాట్లాడుతూ మంత్రి తమ సాయశక్తుల 24గంటలు పేదలకు అందుబాటులో ఉంటూ వనపర్తి ప్రజలకు ఏ ఆపద వచ్చిన ముందున్నారు. గ్రామాల్లో వ్యవసాయ కాలువల ద్వారా నీళ్లు అందిస్తూ నిరంతరాయం రైతుల క్షేమం కోసం పని చేస్తున్నారు అందుకే నీళ్ల నిరంజన్ రెడ్డి బిరుదు ప్రజలే ఇవ్వడంతో ఎంతో గర్వకారణమని, తెలంగాణ రాష్ట్రంలో మంచి ఆదరణ కలిగిన వ్యక్తిగా మన నీళ్ల నిరంజన్ రెడ్డి ఉన్నారని అలాంటి మంత్రి నీళ్ల నిరంజన్ ఔడ్డి పై నీ స్థాయిని మించి మాటలు మాట్లాడడం నీకు సరికాదని వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన హెచ్చరించారు. కాంటాక్ట్ లెక్చరర్ కురుమూర్తి మాట్లాడుతూ నువ్వు తెలంగానలో గతంల7ఓ ఎవరికైనా ఏమైనా సహాయం చేసావా?మీ నాన్న, మీ అనన్న సంపాందించిన డబ్బు ఉంది కాబట్టి ఒక పార్టీ పెట్టి నలుగురు కూలీ వాళ్లను వెంబడి తిప్పుకున్నంత మాత్రాన ఒరిగేదేమి లేద నీ దగ్గర నువ్వు తెలంగాణ నుంచి ఎక్కడి నుంచి పోటీ చేసిన డిపాజిట్ గల్లంతు తప్ప ఇంకేమీ లేదని అన్నారు. నరేష్ నాయుడు మాట్లాడుతూ ఈ ప్రాజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకొని దానికి అధ్యక్షత వహించవచ్చుకానీ ప్రజల ఆశీర్వాదం పొందాలి, గతంలో ప్రజలకు మనం ఏదైనా మేలు అయిన చేసి ఉండాలి తప్ప విచక్షణ రహితంగా ఎవరిని పడితే వారిని ఎమ్మెల్యేలను, మంత్రులను నోటికొచ్చినట్లు మాట్లాడితే నీకు అది సరికాదని ఎక్కడో ఒకచోట నీ ప్రజాప్రస్థాన యాత్ర త్వరలో ముగింపు పలకాల్సి వస్తుందని ఈ సమావేశం ద్వారా మండల తెరాస నాయకులు హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, గ్రామ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కోఆప్షన్ ఆరిఫ్, టౌన్ అధ్యక్షుడు వెంకటేష్ సాగర్, తెరాస నాయకులు రాజుల శివరాజు, శటమోని సూరయ్య, నవీన్ గౌడ్, తెలుగు కృష్ణయ్య, కేశపాగ శ్రీనివాస, డా.కురుమన్న, డి.చంద్రయ్య, చాపల కురుమన్న, జావిద్, శ్రీరాములు, ఇతర తెరాస నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఆర్.గాయిత్రిపృధ్వీరాజ్

## ప్రజలకు గొప్ప వరం సీఎం సహాయనిధి



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే దృశ్యం

**గద్వాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలమయంలో గద్వాల టౌన్‌లో 3వ వార్డుకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా రాధ భర్త మధుకు (చికిత్స) నిమిత్తం 30వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు నాగులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి భర్త రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు



రమేష్ నాయక్‌కు కేక్ తినిపిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

**రాజాపూర్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల ఎంపిపి సుశీల భర్త రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రమేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని డిసిఎంఎస్ ఛైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి శాలువా, పూలదండతో సన్మానించి కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మోత్కులకుంట గ్రామసర్పంచ్ రవినాయక్, నర్సింగ్ తండా సర్పంచ్ బన్ని తనయుడు నరసింహ నాయక్, పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రం బోధించుటకు అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**అచ్చంపేట అర్బన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** అచ్చంపేట కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) అచ్చంపేటలో రసాయన శాస్త్రం (కెమిస్ట్రీ) బోధించుటకు అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులను కోరడమైనదని కళాశాల ప్రిన్సిపల్ ప్రభువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేది 13.09.2022 మంగళవారం సాయంత్రం 4 గం.ల లోపు కళాశాలలో దరఖాస్తులను సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాల కోసం కళాశాల దగ్గరికి వచ్చి సంప్రదించాలని తెలిపారు.

## కల్వకుర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్షులుకు సన్మానం



లయన్ కలిమిచెర్ల రమేష్‌ను సన్మానిస్తున్న జూలూరి రమేష్‌బాబు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ఇటీవల కల్వకుర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్న క్లబ్ అధ్యక్షులు లయన్ కలిమిచెర్ల రమేష్‌ను ఆదివారం జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, మండల వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్‌లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జూలూరి రమేష్‌బాబు మాట్లాడుతూ కల్వకుర్తి లయన్స్‌క్లబ్ పేరిట సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి క్లబ్‌కు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. సేవా కార్యక్రమాల విషయంలో రాజీ పడకుండా ప్రతి ఒక్కరికి క్లబ్ సేవలు అందే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి దుగ్గి వెంకటేష్, పీఆర్ఓ చిగుల్లపల్లి శ్రీధర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కంది ప్రవీణ్, కార్యదర్శి రాజు, క్లబ్ సభ్యులు జూలూరి వీరేష్, పాపిశెట్టి శ్రీనివాస్, పోల విజయ్‌కుమార్, పూజారి లక్ష్మి నారాయణ తదితరులు ఉన్నారు.

## బీసీ ఆత్మీయ సమ్మేళనంలో వనపర్తి జిల్లా అఖిలపక్ష నాయకులు



బీసీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బీసీ కులాల నాయకులు

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకే టికెట్ ఇవ్వాలని ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని బీసీ టైమ్స్ అధినేత సూర్యరావు ఏర్పాటు చేశారు. సూర్యరావు ఆహ్వానం మేరకు వనపర్తి నుండి అచల పక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షుడు వెంకటేష్, జయరాములు, కార్యదర్శి రమేష్, అడ్వకేట్ ఆంజనేయులు పాల్గొన్నారు. సెంగెం సూర్యరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు వారి దామాషా ప్రకారం చట్టసభల్లో సీట్లు కేటాయించాలని అనగారిన కులాల్లో కూడా చట్టసభల్లో ఉండాలని అన్నారు. మహిళలకు 50% టికెట్లు ఇవ్వడం బీసీ లకు అధికశాతం సీట్లు ఇవ్వాలని అన్నారు. బీసీ వసతి గృహంలో పాముకాటు చనిపోయిన విద్యార్థికి సంతాపం ప్రకటిస్తూ ఈ చావుకు బాద్యత వసతులు లేకుండా వసతి గృహాలు నిర్మిస్తున్న ప్రభుత్వాలు అధికారులు బాద్యత వహించాలని చనిపోయిన కుటుంబానికి రూ5కోట్ల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో బీసీ వసతి గృహాలను వెంటనే ఆధునీకరించాలని లేనిచో ఇక్కడి నుండి పోరాటం కొనసాగిస్తామని బీసీల ఆత్మీయ సమ్మేళనంలో హెచ్చరిస్తున్నామని సతీష్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలోని వివిధ బీసీ కులాల నాయకులు పాల్గొన్నారు.

## అమరవీరుల పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదాం..

### - సీపీఎం జిల్లాకమిటీ సభ్యులు బాల్య నాయక్

**పాన్‌గల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగుదామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బాల్య నాయక్ అన్నారు. మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి తాండాలో ఆదివారం సీపీఎం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు



తెల్లరాళ్లపల్లి తాండాలో అమరవీరులకు నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఘనంగానిర్వహించారు. తాండాలో వీధుల గుండా ప్రదర్శన నిరవహిస్తూ బస్టాండ్ సెంటర్లో వీర తెలంగాన రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో బాల్య నాయక్ మాట్లాడారు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారని గుర్తు చేశారు. సాయుధ పోరాటం కమ్యూనిస్టు నాయకత్వాన సుదీర్ఘ పోరాటం జరిగిందని పది లక్షల ఎకరాల భూమిని పేదలకు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగిందని ఇది ఎర్రజెండా యొక్క గొప్పతనమని ఆయన గుర్తు చేశారు. నాటి పోరాటాల్లో నాలుగువేల మంది రక్తర్పణం చేశారని ఆ పోరాట స్ఫూర్తితో వీరనారి చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, భీమిరెడ్డి నరసింహారెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, తాను నాయక్, మల్లు స్వరాజ్యం లాంటి ఎంతో మంది సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎంతో మంది ప్రజలకు విముక్తి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లరాళ్లపల్లి తాండాసర్పంచ్ శాంతమ్మ, మహిళా సంఘం నాయకులు చిట్టెమ్మ, సీపీఎం గ్రామ కార్యదర్శి బాబునాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ బాల్యనాయక్, గిరిజన సంఘం నేఆయకులు ఆనంద్, సోమ్లా నాయక్, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా కంది ప్రవీణ్ ఎన్నిక

**కల్వకుర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దసరా పర్వదిన వేడుకలను పురస్కరించుకొని నిర్వహించే దేవీశరన్నవరాత్రోత్స వాలకు ఉత్సవ కమిటీ ఎన్నికను ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబు అధ్యక్షతన ఎన్నుకున్నారు. 34 సంవత్సరాలుగా దేవీ దివ్యశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ యేడాది ఉత్సవాలకు అధ్యక్షులుగా కంది ప్రవీణ్,ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, కోశాధికారిగా దుగ్గి వెంకటేష్ పాటు మరి కొంత మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడితో పాటు కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ , మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కొందూర్ గోవర్ధన్, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, అదనపు కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, నాయకులు పాపిశెట్టి శ్రీనివాసులు, పోల విజయ్‌కుమార్, జూలూరి వీరేష్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుని కుటుంబ పరిస్థితిని గ్రామ నాయకులు అనిల్‌కుమార్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తల



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

కొండపల్లి మండల జెడ్పీటీసి ఉప్పల వెంకటేష్‌కు వివరించారు. స్పందించిన ఉప్పల వెంకటేష్ మానవతా థృక్పథంతో ట్రస్ట్ ద్వారా తన వంతుగా రూ.3వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చగా... ఆదివారం అనిల్‌కుమార్ గ్రామస్తులతో కలిసి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగయ్య, శ్రీనివాస్‌గౌడ్, సాంబశివుడు, వెంకటయ్య, రమేష్, గోపయ్య, శేఖర్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## విఆర్‌ఎల అక్రమ అరెస్టులను ఖండించిన విఆర్‌ఎ జెఎసి

**అచ్చంపేట అర్బన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** అచ్చంపేట మండల పరిధిలో ఉన్న విఆర్‌ఎలందరిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు విఆర్‌ఎ జెఎసి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ



విఆర్‌ఎలను అరెస్టు చేసిన పోలీసులు

మండలం ఉట్లపల్లి గ్రామంలో కంచర్ల వెంకటేశ్వర్లు అనే విఆర్‌ఎ 49 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో మనస్తాపానికి గురై ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగిందని అతని అంత్యక్రియలకు అచ్చంపేట తాలూకా పరిధిలో ఉన్న విఆర్‌ఎలందరు వెళ్తున్నారనే ఉద్దేశంతో పోలీసులు ఉదయం 6 గం.ల నుండి విఆర్‌ఎలకు సంబంధించిన నాయకులను, మహిళలను అరెస్టు చేయడం జరిగిందని దీనిని మేదావి వర్గం కార్మికులు, ప్రజలు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. 49 రోజులుగా సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రికి విఆర్‌ఎలపై ప్రేమ లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా విఆర్‌ఎల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే మునుగోడు ఎన్నికలలో చలో మునుగోడు కార్యక్రమాన్ని విఆర్‌ఎలు చేపడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో అచ్చంపేట మండల విఆర్‌ఎ జెఎసి చైర్మన్ పరమేష్, హనుమంతు, వెంకటేష్, శోభారాణి, అనిత, ఉమా, కవిత, చాంద్‌బి, చిట్టయ్య, రాములు, బుద్దుల శ్రీను, బుద్దుల ఆంజనేయులు, శివప్రసాద్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులైన కుటుంబానికి అండగా గాదెల రత్నప్రభాకర్‌రెడ్డి చారిటబుల్ ట్రస్టు

**పెంట్లవెల్లి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్లేశ్వరం గ్రామానికి చెందిన భోగ్యం స్వాములు కొద్దిరోజుల క్రితం మృతి చెందాడు. ఆయన భార్య చంద్రకళ, ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. ఆయన మరణంతో వారికి పెద్దదిక్కు లేకుండా పోయింది. వారి దయనీయమైన



మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

పరిస్థితిని విని గొప్ప మనసు గల గాదెల సుధాకారణి, రత్న ప్రభాకర్‌రెడ్డిలు ముందుకు వచ్చి 50 కేజీల బియ్యం, ఇంటి నిత్యావసర సరుకులు అందజేశారు. వారి మంచి మనసుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వరంగల్ ఆత్మగౌరవసభకు వెళ్ళిన జిల్లా పంచాయతీ కార్యదర్శులు

**దేవరకద్ర రూరల్,సెప్టెంబరు 11:** వరంగల్‌లో ఆదివారం జరిగిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఆత్మగౌరవసభకు పాలమూరు జిల్లాలోని అన్ని మ ండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తమను రెగ్యూలర్ చేయాలని వారు ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయ



వరంగల్‌లో పంచాయతీ కార్యదర్శులు

తీ కార్యదర్శుల జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్,కార్యదర్శి రాకేశ్ చంద్రలతో పాటు ఆయా మండలాలకు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు రాఘవేంద్ర, శ్రీనివాసులు, సంతోష్, శ్రీలత, అర్చన, రఘుపతిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు నరికారు.. అమ్ముకున్నారు..

- ఏళ్లనాటి చింత చెట్టును నరికేశారు
- నంచర్లలో ఎలాంటి అనుమతులు లేకుండా నరికిన గ్రామ పంచాయతీకి చెందిన చింతచెట్టు
- చెట్టును 7000లకు అమ్మినట్లు చర్చించుకుంటున్న గ్రామస్తులు
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



అనుమతులు లేకుండా చెట్టును నరికివేస్తున్న దృశ్యం (ఫైల్), నరికేసిన చింతచెట్టు మొదలు

**మహ మ్మదాబాద్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం పచ్చని పల్లెల్లో తయారు చేయాలని మొక్కలు ఉద్యమంలా చెట్ల పెంపకం చేపడుతుంటే ప్రభుత్వ లక్ష్యానికి వ్యతిరేకంగా ఏళ్లనాటి మహావృక్షాన్ని నరికేసిన ఘటన మహ్మదాబాద్ మండలంలోని నంచర్ల గ్రామంలో ఏళ్లనాటి చింత చెట్టును ఎలాంటి అనుమతులు లేకుండా నరికేశారు. ఒకవేళ గ్రామంలో ఆ చెట్టును నరకాలని అనుకున్నప్పుడు గ్రామ పంచాయతీ తీర్మాణంతోపాటు ఫారెస్టు అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఎలాంటి అనుమతి తీసుకోకుండా నరికేశారు. నంచర్ల గ్రామంలో అనేక చింత చెట్లను గ్రామపంచాయతీ ఆధీనంలోకి తీసుకుని వాటికి గ్రామ పంచాయతీ చెట్లనే నంబర్ ఇచ్చారు. వాటిని ప్రతి సంవత్సరం వేలంవేసి వాటి నుండి వచ్చిన డబ్బులను గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేస్తారు. ఇలా ఆదాయాన్నిచ్చే ఓ పెద్ద చింతచెట్టను ఎలాంటి అనుమతులు లేకుండా పది రోజుల క్రితం చెట్టును నరికేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి అడగగా నాకు తెలియదు ట్రాక్టర్‌ను చెత్త ఎత్తడానికి వెళ్లమన్నాను. చెట్టును తీయడానికి నేను పంపించలేదని తెలిపారు. ఈ చెట్టును నరికే సమయంలో చెట్టును తొలగించేందుకు గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్‌ను పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి ఫోన్ చేసి ట్రాక్టర్ ద్వారా నరికిన చెట్లు తొలగించమని చెబితేనే గ్రామ పంచాయతీ ట్రాక్టర్ తీసుకెళ్లానని డ్రైవర్ చెబుతున్నాడు. ఇదే విషయంపై గ్రామ సర్పంచ్ అనసూయను అడగగా ఆ చెట్టును నరికిన విషయం నాకు తెలియదు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ కూడా తీసుకెళ్లింది నాకు తెలియదు. గతంలో నర్సరీలో చెట్లను కూడా బయట పారబోశారు. గ్రామంలో నేను ఏ పని చెప్పిన పట్టించుకోకుండా ఆయన ఇష్టం ఇచ్చినట్లు పని చేస్తాడని తెలిపారు. మహ మ్మదాబాద్ ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ సురెందర్ అడగగా ఎలాంటి పర్మిషన్ తీసుకోలేదని తెలిపారు.

## పుట్టిన గడ్డ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఎన్‌ఆర్‌ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

### - నాగురావుపల్లి తాండలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులు

**వెల్దండ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** విదేశాల్లో స్థిరపడిన... పుట్టిన గడ్డ అభివృద్ధికి నిరంతరం తపన పడుతూ... విదేశాల్లో వ్యాపారాలను వదులుకొని పుట్టిన గడ్డను అభివృద్ధి చేసుకోవడానికి స్వదేశానికి విచ్చేశానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్‌ఆర్‌ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మానవ సేవయే... మాధవ సేవ అని నమ్మి సేవా కార్యక్రమాలను ప్రారంభించానని ఆయన తెలిపారు. ఆదివారం వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామ పంచాయతీలోని నాగురావుపల్లి తాండలో రూ.10లక్షల డబ్బులు వెచ్చించి నూతన సీసీ రోడ్డు పనులకు ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్‌తో కలిసి ఎన్‌ఆర్‌ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమాలను విస్తృత పర్చడానికి గ్రామ గ్రామాన పర్యటించి సమస్యలను అడిగి ముందుకు సాగుతున్నానన్నారు. నాగురావుపల్లి తాండకు రూ.10లక్షల సీసీ రోడ్డుతో పాటు సంవత్సరానికి రూ.1లక్ష చొప్పున 5 సంవత్సరాల పాటు రూ.5లక్షలు కేటాయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా



సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

కార్యక్రమాలు చేపడుతూ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలే ప్రధాన ఏజెండా పెట్టుకొని ముందుకు సాగుతున్నామన్నారు. గ్రామాల్లో ప్రజలు ఐకమత్యంగా ఉంటూ ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా వ్యాపార నిమిత్తం ఆర్థికంగా ఎదిగేందుకు గౌసుకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించి తోడ్పాటునందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బక్యనాయక్, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య,నాయకులు సురేష్‌రెడ్డి, నారాయణనాయక్, కొండలుయాదవ్,కొండల్, చెంద్యా, ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, మల్లేష్,రవినాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## సంక్షేమ హాస్టల్లో మెస్ చార్జీలు పెంచాలి

### - కేవీపీఎస్ వనపర్తి జిల్లా కమిటి పిలుపు

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక యూటిఎఫ్ ఆఫీసులో కేవీపీఎస్ జిల్లా విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంధం భగత్, దయ్యపు రాధాకృష్ణ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్లో మరియు ఎస్ఎంహెచ్ హాస్టల్ గత కొంత కాలంగా సమస్యలు పేరుకుపోవడం వలన దళిత విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచకపోవడం వల్ల విద్యార్థులు పౌష్టికాహారంకు నోచుకోవడం లూదని ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా విద్యార్థులు విష జ్వరాల పాలవుతున్నారని తక్షణమే ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో మెస్ చార్జీలు పెంచాలని విష జ్వరాల పాలవుతున్న విద్యార్థులకు సక్రమైన వైద్య సదుపాయం అందించాలని సంక్షేమ హాస్టల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 12 నుండి 24వ తేదీ వరకు కేవీపీఎస్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ సమస్యలపై సర్వే నిర్వహించి సంబందిత అధికారులకు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు ఇస్తూ పరిష్కారం కాకపోతే కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్త




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు గంధం భగత్

మన్నారు. ఈ సందర్భంగా ప్రతి దళిత కుటుంబానికి ఉచిత 300 యూనిట్లకు పెంచి ఇవ్వాలని దళిత బంధు యూనిట్లు నియోజకవర్గానికి 5000 పెంచి విడతల వారీగా ప్రతి కుటుంబానికి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్‌రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు గంధం గట్టన్న, జిల్లా నాయకులు మల్లెపు నరసింహ, డి.చంద్రశేఖర్, రాజేష్, శరత్, బీసన్న, నారాయణ, శాంతన్న, వడ్డెమాన్ రాజు, శ్రీను, జి.మల్లేష్, చెన్నయ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వృద్దులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు అండగా ఆసరా పెన్షన్..

### - రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వృద్దులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు అండగా ఉండి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఆసరా పెన్షన్లు అందిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు.ఆదివారం వనపర్తి మండలంలోని రాజపేట, అచ్యుతాపూర్, చిట్యాల,



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

అప్పాయిపల్లిల గ్రామ పంచాయితీలలో లబ్దిదారులకు ఆసరా పెన్షన్ కార్డు లను మంత్రి క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజంలో సమున్నతంగా ఎదగాలని అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు సంక్షేమ, అభివృద్ధి



కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

పథకాలు ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన చేరేలే కృషి చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేని విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు లను రూ.2వేల చొప్పున అందిస్తుందని ఆయన తెలిపారు. రాజాపేటలో 82, అచ్యుతాపూర్ లో 45, చిట్యాలలో 136, అప్పాయిపల్లిలో21 చొప్పున మొత్తం 284 కొత్త పెన్షన్లను 1029 పాత పెన్షన్లను అందినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం 91వేల నోటిఫికేషన్ లను, 1లక్ష32 వేల ఉద్యోగాలను, 65 లక్షల పెన్షన్లను అందిచినట్లు ఈ సందర్భంగా మంత్రి వివరించారు. పెన్షన్లను అందించేందుకు వయో పరిమతిని 65 సంవత్సరాల నుండి 57 సంవత్సరాలకు తగ్గించినట్లు ఆయన తెలిపారు. అర్హులైన వారిని గుర్తించి ప్రతి ఒక్కరికి పెన్షన్ చేరే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్టులు, గ్రేడింగ్ పరీక్షలు..

**గోపాల్‌పేట,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలం ఏదుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో కరాటే విద్యార్థులకు బెల్టులు, గ్రేడింగ్ పరీక్షలు మాస్టర్ సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు, గ్రేడింగ్ సర్టిఫికెట్లను అందజేశారు. కరాటే చేయడంవల్ల మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వం, ఆరోగ్యం, ఆత్మరక్షణ కు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని మాస్టర్ తెలిపారు.ఈ సందర్భంగా మాటస్టర్లు నిచల్ యాదవ్, మైత్రి కరాటే విద్యార్థులను అభినందించారు.

## 108 అంబులెన్సులో ప్రసవం..



పుట్టిన బిడ్డను తల్లికి అందిస్తున్న 108 అంబులెన్సు సిబ్బంది

**పాన్‌గల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** ప్రసవ నొప్పులతో బాధపడుతున్న గర్భిణీని 108 అంబులెన్సు వాహనంలో జిల్లా కేంద్రానికి తీపుకెళ్తుండగా మార్గమధ్యలోనే ప్రసవించిన సంఘటన ఆదివారం పాన్‌గల్ మండలంం చోటుచేసుకుంది. వివరాల్లోకెలితే మండలంలోని బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పరిమళ ప్రసవ నొప్పులతో బాధపడుతూ 108 అంబులెన్సు వాహనానికి సమాచారం ఇవ్వడంతో అంబులెన్సు సిబ్బంది బుసిరెడ్డిపల్లి గ్రామానికి చేరుకొని గర్భిణీని తీసుకొని వనపర్తి జిల్లా కేంద్రానికి వెళ్తున్న సందర్భంలో పరిమళ కు పురిటి నొప్పులు అధికం కావడంతో అంబులెన్సు టెక్నీషియన్ రాము, పైలెట్ రవి కుమార్ లు 108 అంబులెన్స్ వాహనంలోనే ప్రసవం చేశారు. తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని, వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి చేర్పించినట్లు టెక్నీషియన్ రాము తెలిపారు.

## కుంగిపోయిన వావిలాల యాపదిన్నె కల్వర్టు



కుంగిపోయిన వావిలాల యాపదిన్నె మద్యన కల్వర్టు బ్రిడ్జి

**ఇటిక్యాల సెప్టెంబర్11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వావిలాల, యాపదిన్నె గ్రామాల మద్యన గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన కల్వర్టు బ్రిడ్జి పూర్తిగా కుంగిపోయి కూలిపోవడం జరిగిందని వావిలాల ఎంపిటిసి లతా చంద్రగౌడ్ తెలిపారు.గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఏళ్ల క్రితం నిర్మించిన కల్వర్టు బ్రిడ్జి కుంగిపోయిందని ఈ రహదారిపై నాలుగు చక్రాల పెద్ద వాహనాలు వెళ్లడానికి అవకాశం లేదని కేవలం ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వీలుందని ఈ కల్వర్టు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని చంద్ర గౌడ్ ప్రజలను కొరారు. కుంగిపోయిన కల్వర్టు బ్రిడ్జి స్థానంలో కొత్త కల్వర్టు బ్రిడ్జిని నిర్మించాలని ఎమ్మెల్యేను, ఉన్నతాధికారులను చంద్రగౌడ్ కొరారు.

## గణనాథునికి ఘన వీడ్కోలు

- గణేష్ మహారాజ్‌కు సాంస్కృతి సంపద్రాయాలతో భారీ ఊరేగింపు
- చైతన్య యువకమండలి లడ్డు వేలంలో ఉదయ్‌రెడ్డి రూ.2లక్షలు, దేశం సాయి ప్రసాద్ రూ.1లక్ష

**కల్వకుర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ప్రతిష్ఠించిన గణనాథులకు 11 రోజులుగా విశేష పూజలందుకున్నారు. ఆదివారం కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథుల నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. పలు గణనాథుల లడ్డు వేలం పాట నిర్వహించగా... చైతన్య యువక మండలి వినాయకుడి పెద్ద లడ్డును ఉదయ్‌కుమార్‌రెడ్డి రూ.2లక్షలు, దేశం సాయిప్రసాద్ రూ.1లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నారు. వేలం పాటలో లడ్డును దక్కించుకున్న వారిని శాలువాలతో ఉత్సవ కమిటీ సభ్యులు



లడ్డును దక్కించుకున్న వసుల ఉదయ్‌రెడ్డి, దేశం సాయి ప్రసాద్

ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపయ్యలను ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు రథాల ముందు మహిళలు, యువతీ, యువకులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. దాండియా, కోలాటాలు, కేరింతల మధ్య గ్రామంలోని పురవీధుల గుండా భారీగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, నైవేధ్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం గణనాథున్ని నిమజ్జనానికి తరలించేందకు వాహనాలను ప్రత్యేక అలంకరణలతో ఏర్పాటు చేసి గణనాథున్ని వాహనంలో కూర్చొబెట్టి గ్రామంలోని పురవీధుల గుండా తిప్పుతూ జై భలో గణేష్ మహారాజ్‌కు జై అంటూ నినాదాలతో ఊరంతా ఊరేగింపుగా నిమజ్జనాలకు తరలించారు. గణనాథుల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## బలుసుపల్లిలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**దేవరకద్ర, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** మండలంలోని బలుసుపల్లి గ్రామంలో ఆదివారం వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. 11 రోజుల పాటు నిత్యం పూజలందుకున్నటువంటి గణనాథున్ని ఆదివారం నిమజ్జన ఉత్సవంలో భాగంగా లడ్డు వేలంపాటలో జానంపేట శ్రీను రూ.16,100లు సవాలు



వేలం పాటలో లడ్డును దక్కించుకున్న వారికి అందజేసిన దృశ్యం

పడి గణనాథుని లడ్డుని దక్కించుకున్నారు. డి. వెంకటేష్, నాగరాజులు కలిసి పండ్లను శాలువాలను, సవాల్ పాడి దక్కించుకున్నారు. అనంతరం గ్రామంలోని పెద్ద ఊరేగింపుగా గణనాథుని ముందు సాంస్కృతిక కార్యక్రమాలు, బొడ్డెమ్మలు, కోలాటాలు, జానపద గీతాలు పాడుకుంటూ ఘనంగా నిమజ్జన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో బలుసుపల్లి గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ఆల్ ఇండియా ఎస్టీ కేటగిరిలో మొదటి ర్యాంకు సాధించిన గిరిజన ఆణిముత్యం.. - ముడావత్ లితేష్

**వనపర్తి టౌన్,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణం కేంద్రానికి చెందిన ఎం.లితేష్ విద్యార్థి ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఆల్ ఇండియా ట్రైబుల్ క్యాటగిరిలో మొదటి ర్యాంకు సాధించాడు. యువతి యువకుల్లో గిరిజన యువతీ యువకుల్లో విద్యా ర్థుల్లో స్ఫూర్తిగా తల్లిదండ్రులు జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాదించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. తల్లి ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, తండ్రి ఇందిరా క్రాంతి పథకం వెలుగు ఆఫీసులో ఉద్యోగం చేస్తున్న బాషా నాయక్ తమ కుమారుడు గిరిజనుల్లో అందరికి ఆదర్శంగా నిలిచి జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించినందుకు తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్షుడు బాల్య నాయ క్, గిరిజన ఉద్యోగ సంఘాల విద్యార్థి సంఘాలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ విద్యార్థి స్ఫూర్తితో గిరిజనులు ముందుకు సాగాలని కోరారు. ప్రభుత్వం కూడా గిరిజను లకు అన్ని సౌకర్యాలు కల్పించే ఉన్నత విద్యకు సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు.



ముడావత్ లితేష్ అభినందిస్తున్న గిరిజన నాయకులు

## బంజార, కొమరం భవనంల పరిశీలనలో మాజీ యంపీటీసీ



మంత్రులతో వెంకట్రాములు

**దేవరకద్ర రూరల్, సెప్టెంబరు 11:** హైద్రాబాద్‌లో ఆదివారం జరిగిన బంజార ,కొమరం భవనంల పరిశీలనలో మంత్రులతో పాటు దేవరకద్రకు చెందిన మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యవతి రాథోడ్‌తో పాటు మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ కవిత, రాష్ట్ర ఎస్టీ చైర్మెన్ వాల్యానాయక్, పాలమూరు జిల్లా సేవసంఘం అధ్యక్షుడు రాజు, జిల్లా టీఎస్‌జీఓ కార్యదర్శి చంద్రనాయక్, రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నాయక్ తదితరులు పాల్గొన్నట్లు వెంకట్రాములు తెలిపారు.

## రిపోర్టర్‌పై దౌర్జన్యం చేసిన నాయకునిపై, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### - తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఖాదర్ పాషా

**కొత్తకోట,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నిర్వేన్ గ్రామంలో ఈనెల 7న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట కు చెందిన 10టీవీ చానల్లో రిపోర్టర్ గా పని చేస్తున్న మురళి తన సెల్ ఫోన్ ద్వారా జరుగుతున్న సమావేశాన్ని వీడియో తీయడం జరిగింది. అక్కడ కొందరు దుర్మార్గులు దౌర్జన్యంగా సెల్ ఫోన్ లాక్కొని రిపోర్టర్ అని కూడా చూడకుండా విధులకు ఆటంకం కలిగించడమే కాక కార్యక్రమంలో ఉన్న ప్రజల మధ్య అవమానించారు. విలేకర్లను గౌరవించకుండా వీడియో హక్కులను కాలరాస్తున్న దుర్మార్గం దుండగుల పై చర్య తీసుకొని ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఇటువంటి గుండాలపై ,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## దీవించండి వ్యవసాయన్ని పండుగ చేస్తా..

- ప్రతి మహిళా పేరు మీద పక్కా ఇల్లు..
- వైఎస్ఆర్ పథకాలన్నీ కొనసాగిస్తాం..
- వైఎస్ఆర్ టీడీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**మదనపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** ప్రజలు దీవిస్తే రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని పండుగల మార్చేస్తానని వైఎస్ఆర్ టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఆదివారం మదనపురం, కొత్తపల్లి, దుప్పల్లి గ్రామల మీదుగా ఆమె పాదయాత్ర కొనసాగింది. ఆమె పాదయాత్రకు ఊరూరా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఐదేళ్ల పాలన సుపరిపాలనగా ఆమె పేర్కొన్నారు. ఆయన పాలనలో అన్ని వర్గా ప్రజలు సుఖసంతోషాలతో జీవించారని గుర్తు చేశారు. పాలమూరు పచ్చగా ఉందంటే వైఎస్ఆర్ చేసిన కృసేనని తెలిపారు. 8ఏళ్ల పాలనలో పేదప్రజలకు నిరుద్యోగులకు, రైతులకు ఒరిగిందేమి లేదన్నారు. తాము అధికారంలోకి వస్తే వైఎస్ఆర్ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామన్నారు. ప్రతి మహిళా పేరు మీదత పక్కాఇల్లు నిర్మింపజేస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది వృద్ధులున్న మూడువేల రూపాయల పెన్షన్ అందజేసి పేదలందరిని ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ సరోజ రెడ్డి, కొత్తకోట ప్రవీణ్, వివధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హర్షవర్ధన్‌రెడ్డికి సంఘీభావం తెలిపిన కిషన్‌రావు

**దేవరకద్ర రూరల్,సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో పాలమూరు పునర్‌నిర్మాణ ఫోరం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నీళ్ళకోసం-నిరాహారదీక్ష చేస్తున్న గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికి దేవరకద్ర మండలం కౌకుంట్ల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కిషన్‌రావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా హర్షవర్ధ న్‌రెడ్డికి ఆయన పూలమాల వేసి సన్మానించారు.



హర్షవర్ధన్‌రెడ్డికి పూలమాల వేస్తున్న కిషన్‌రావు

## అశ్విని చంద్రశేఖర్‌కు జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకొంటున్న అశ్విని చంద్రశేఖర్

**దేవరకద్ర రూరల్, సెప్టెంబరు 11:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు అశ్విని చంద్రశేఖర్‌కు జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా విశ్వగురు వరల్డ్ రికార్డు అధ్వర్యంలో ఆయనకు హైద్రాబాద్‌లోని భారత్ వికాస్ పరిషత్ భవన్‌లో సత్యవోలు రాంబాబు అధ్యక్షతన జరిగిన ఓ కార్యక్రమంలో ఈ బ్రహ్మ పురస్కారాన్ని ఆదివారం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ పొన్నూరు మదన్‌మోహన్ చేతుల మీదుగా అశ్విని చంద్రశేఖర్‌కు ఈ జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వగురు వరల్డ్ రికార్డు సీఈఓ,హైద్రాబాద్ ప్రగతి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సత్యవోలు రాంబాబు,భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి సాధననరసింహ్మాచార్య,ఇంటర్‌నేషనల్ లయన్స్‌క్లబ్ 320-ఎ వైస్ జిల్లా గవర్నర్ కోటేశ్వర్‌రావు,హైద్రాబాద్ ప్రగతి లయన్స్‌క్లబ్ కార్యదర్శి వెంకటశేషయ్య,కోశాధికారి ప్రసాద్‌నాయుడు,ప్రోగ్రామ్ చైర్మెన్ మహేష్‌పగడాల, కోచైర్మెన్ రామకృష్ణలతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారందరూ అశ్విని చంద్రశేఖర్‌కు అభినందించారు.

## గురుకుల పాఠశాలలు స్వచ్ఛ పాఠశాలలుగా రూపుదిద్దుకోవాలి

### - స్వచ్ఛ గురుకుల ముగింపు సభలో జెడ్పి చైర్మన్ సరిత

**ఇటిక్యాల సెప్టెంబర్11 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలకు మంచి గుర్తింపు ఉందని తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ గురుకుల పాఠశాలలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని ప్రతి గురుకుల పాఠశాల స్వచ్ఛ గురుకుల పాఠశాలలుగా విద్యార్థులు, ఉపాధ్యాయుల సమన్వయంతో స్వచ్ఛ గురకుల పాఠశాలలుగా మార్చుకోవాలని జెడ్పి చైర్మన్ సరిత సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో తెలంగాణ రాష్ట్ర గురుకుల కార్యదర్శి రోనాల్డ్ రోస్ ఆదేశాల మేరకు గత వారం రోజులుగా స్వచ్ఛ గురుకుల పాఠశాలలు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తుండగా ఆదివారం ముగింపు కార్యక్రమానికి జెడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్య ముఖ్య అతిథిగా హజరైరారు. ఈసందర్భంగా గురుకుల పాఠశాలల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆట పాటుల ద్వారా ఆలరించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ సరిత మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలో ప్రతి గురుకుల పాఠశాలకు నాణ్యమైన విద్య మోనుప్రకారం బోధనం, పుస్తకాలు, దుస్తువుల పంపిణి అందిస్తున్నారని ప్రతి మండల కేంద్రంలోని అన్ని వర్గాలకు వారికి గురుకుల పాఠశాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఇందులో అన్ని రకాలు సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకోని ఉన్నత శిఖరానికి చేరుకోని అన్ని రంగాలల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. అంతేకాక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.అంతేకాక విద్యార్థులకు బోజనం వడ్డించి విద్యార్థుల సమక్షంలోనే బోజనం చేశారు. ఈ సందర్భంగా పలుగురి విద్యార్థులకు చైర్మన్, జెడ్పిటిసి, సిఐలు, మోమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి హనుమంతు రెడ్డి, అలంపూర్ సిఐ సూర్యనాయక్, ఎస్ఐ గోకారి, ప్రిన్సిపాల్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు సిబ్బంది, టిఆర్ఎస్ నాయకుడు యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి బోజనం చేస్తున్న జెడ్పి చైర్మన్ సరిత



ప్రతిభ కనబర్చిన విద్యార్థికి మోమెంటోను అందజేస్తున్న జెడ్పి చైర్మన్ సరిత

## పేదల సంక్షేమమే తెరాస ప్రభుత్వ లక్ష్యం..

### - రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

**పెద్దమందడి,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృసి చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు జగత్పల్లి, మనిగిల్ల గ్రామాలకు మంజూరైన నూతన పెన్షన్ల ధ్రువీకరణ పత్రాలను ఆయా గ్రామ పంచాయితీ ఆవరణలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగానలో అమలు పరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్ని కుల వృత్తుల వారు ఆర్థికంగా ఎదగడానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, దశలవారీగా అన్ని కులాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు మంజూరైన పెన్షన్‌లను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు ఇస్తామని మంత్రి అన్నారు. కొత్త ఆసరా పెన్షన్లు తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా 10 లక్షలు ఇస్తున్నామని పాతవి 40 లక్షలు పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం భారతదేశంలోనే మొదటిదని ఆయన అన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రాములు, జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, ఎంపీపీ మేఘారెడ్డి, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, మండల రైతు సమితి అధ్యక్షుడు రాధ్యక్షులు రాజాప్రకాష్ రెడ్డి, మనిగిల్ల సర్పంచ్ సరిత, ఎంపీటీసీ వరలక్ష్మి, పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి, సింగిల్‌విండో మాజీ చైర్మెన్ సత్యారెడ్డి మాజీ జడ్పీటీసీ వెంకట్‌స్వామి, అమ్మపల్లి టీఆర్ఎస్ అధ్యక్షుడు బాలు తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి

## ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ మండల అధ్యక్షులుగా టి.రాజేశ్వర్

**కోయిల్‌కొండ,సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన వీరభద్రస్వామి దేవాలయ అర్చకులు తమ్మలి రాజేశ్వర్‌ను ఆ సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం వీరభద్ర స్వామి దేవాలయ ఆవరణలో ప్రైవేట్ ఎలక్ట్రిషియన్, ప్లంబర్ మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు సామ కొండారెడ్డి, జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరచారి, గ్రామసర్పంచ్ బి. కృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యుడు టివి ఖాజాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మండల ప్రైవేట్ ఎలక్ట్రిషియన్, మండల అధ్యక్షులుగా టి. రాజేశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్లంబర్ మండల అధ్యక్షులుగా ఇస్మాయిల్ ఖాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్ట్రిషియన్ మండల ఉపాధ్యక్షులుగా గులాం మహబూబ్‌ఖాన్, శివప్రసాద్‌గౌడ్, కోశాధికారిగా రాఘవేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రవినాయక్‌లను ఎన్నుకున్నారు. మండల ప్లంబర్ ఉపాధ్యక్షులుగా షికూర్, ప్రధాన కార్యదర్శిగా ముస్తాక్, సహాయ కార్యదర్శిగా జహీర్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రాజేశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి నన్ను మండల అధ్యక్షులుగా ఎనుకున్న మండల కార్యవర్గానికి రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడ్డ ప్రైవేట్ ఎలక్ట్రిషియన్, ప్లంబర్ మండల అధ్యక్షులను, కార్యవర్గ సభ్యులను గ్రామసర్పంచ్ బి. కృష్ణ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



మండల కార్యవర్గాన్ని సన్మానిస్తున్న గ్రామసర్పంచ్, రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు

## ఘనంగా అటవిశాఖ అమరవీరుల దినోత్సవం

**అచ్చంపేట,సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** అటవిశాఖ ఆధ్వర్యంలో ఆదివారం శాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో అటవిశాఖ అధికారులు సిబ్బంది భారీ బైక్‌ర్యాలీ నిర్వహించి అనంతరం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సమావేశం నిర్వహించారు. వివిద నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఆటవిశాఖ అధికారులకు సిబ్బంది జోహార్లు అర్పించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ 1737లో సెప్టెంబర్ 11న రాజస్థాన్‌లో అటవి చెట్లను నరకడాన్ని వ్యతిరేకిస్తున్న అక్కడ ప్రజలు చేసిన ప్రాణ త్యాగాలకు గుర్తుగానే నేడు దేశవ్యాప్తంగా అటవి అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని ఈ రోజుల్లో మనం ప్రత్యేకంగా వారి గురించి ఆలోచించి వాళ్లను కొనియాడి, మన బాధ్యతను గుర్తు చేసుకుంటామని అన్నారు. భావి తరాల పౌరులకు ఇది మనమిచ్చే అమూల్య కానుక అన్నారు. వారసత్వ సంపద కన్నా ఇది మిన్న. అటవి సంరక్షణ విధుల్లో అటవి సిబ్బంది సమాన ధైర్య సాహసాలతో, తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి తమ కర్తవ్య బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అనేక మంది అటవి అధికారులు భూ ఆక్రమణదారుల దాడుల్లో, స్మగ్లర్ల చేతుల్లో ప్రాణాలు కోల్పోయి అమరులయ్యారన్నారు. ఈ ధన్య జీవులను పేరు పేరున స్మరించుకుందామన్నారు. అటవి అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా, భూమిపై ప్రాణకోటి మనుగడకు ఆధారమైన అడవుల సంరక్షణకు ఆత్మార్పణం చేసిన అమరులకు నా హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తున్నానన్నారు. విధి నిర్వహణలో వీరు చూపిన అంకితభావం ఆదర్శంగా తీసుకుని జంగల్ బచావో జంగల్ బడావో నినాదంతో కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ఫీల్డ్ డైరెక్టర్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు అమ్రాబాద్ పులుల అభయారణ్యం, అచ్చంపేట శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అటవి శాఖ అధికారులు

## మన్యంకొండలో ఘనంగా స్వామివారి తిరుచ్చిసేవ

### - అలంకరరణలోదర్శనమిచ్చిన స్వామివారు

**దేవరకద్ర రూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భుక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**-అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవ పై ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామి వారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ పురేందర్‌కుమార్, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు, అలంకరణలో స్వామివారు



స్వామి వారిని గర్భగుడి నుండి బయటకు తీసుకవస్తున్న పురోహితులు

## కౌకుంట్లలో ఘనంగా వినాయక నిమజ్జనం

### - లక్ష 21 వేలు పలికిన లడ్డూవేలం

**దేవరకద్ర రూరల్, సెప్టెంబరు 11:** దేవరకద్ర మండలం కౌకుంట్లలోని నేతాజి నగర్‌లో ప్రతిష్టించిన వినాయకుడి ని శనివారం రాత్రి నిమజ్జనం చేశారు. భారీ ఊరే గింపు మధ్య నిమజ్జనం చేశారు. దేవరకద్ర మండలం కౌకుంట్లలో ప్రతి ఏడాది వినాయ చవితి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిసా _రు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడు కలను ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవరకద్ర మండలం కౌకుంట్లలో వినాయకుడి నిమజ్జనం సందర్భంగా లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా అట్టి లడ్డూను గ్రామానికి చెందిన సామాజిక వేత్త కావలి పవన్‌కుమార్‌యాదవ్ అత్యధికంగా 1లక్ష21వేలకు పాట పాడి కైవసం చేసుకొన్నారు.గ్రామస్థులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్నకిషన్‌రావు దంపతులతో పాటు గ్రామస్థులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.



కౌకుంట్లలో లడ్డూతో పవన్‌కుమార్‌యాదవ్

## ఘనంగా గణేష్ నిమజ్జనం

**మక్తల్,సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** మక్తల్ మండలం గొల్లపల్లి గ్రామంలో గత 11 రోజులుగా ప్రత్యేక పూజలందుకున్న వినాయకు లను గొల్లపల్లి గ్రామ యువ కులు ప్రత్యేక పూజల అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ ఆంజనేయం యూత్ వారు శివలింగాలతో అలంకరించిన ప్రత్యేక అలంకరణ గ్రామస్తులను విపరీతంగా ఆకట్టుకుంది. చిన్నారుల, యువకుల కోలా హలం మధ్య గణపయ్యకు భారీ వీడ్కోలు పలికారు.



నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు

## జడ్పీటిసి నూతన గృహ ప్రవేశానికి హాజరైన మండల నాయకులు



పుట్టుచీరల ఫంక్షన్‌కు హాజరైన జడ్పీటిసి

**మూసపేట,సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** మండల జడ్పీటిసి ఇంద్రయ్య సాగర్ శంషాబాద్‌లో నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి, ఆయన కుమార్తె పుట్టుచీరల ఫంక్షన్ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించి జడ్పీటిసికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మూసపేట మండల అన్ని గ్రామాల కార్యకర్తలు, యువకులు, పెద్దలు జానంపేట గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, జైపాల్‌గౌడ్, జానంపేట సర ్పంచ్ శ్రీనివాసులు, మూసపేట ఖలీల్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళా మృతి



ఆర్థిక సహాయం అందజేస్తున్న సంజీవ్‌కుమార్‌యాదవ్

**వెల్దండ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామానికి చెందిన దొడ్ల రాములమ్మ (38) శనివారం హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై చెర్కూర్ గేటు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. దొడ్ల రాములమ్మ ఉమ్మడి వెల్దండ మండలం జూపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాలకు పని నిమిత్తం వెళ్లి తిరుగు ప్రయాణమై కల్వకుర్తికి చేరుకొని కల్వకుర్తి నుంచి ఆర్టీసీ బస్సులో వచ్చి చెర్కూర్ గేటు వద్ద దిగి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగానే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృతురాలి కుటుంబాన్ని సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, జీయాగూడ యాదవ సంఘం జక్కుల చిన్న జంగయ్యాయాదవ్‌లు వేర్వురుగా పరామర్శించి ఓదార్చి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి అలీ, మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్, రాజశేఖర్, కొండలుయాదవ్, మహేష్, వెంకటయ్యతో పాటు ఉన్నారు.